# సూర్య

www.suryaa.com

16 వ వసంతంలోకి

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం 23 సెప్టెంబర్ 2022 పేజీలు :12


## గూడూరుకు గుదిబండగా నాయకులు

- టెండర్లు ఖరారై సంవత్సరం
- రద్దు కాని టెండర్లు..?
- సచివాలయానికి రూ.20 లక్షలు
- మరి ఈ పనులెక్కడ..?
- నాయకుల నిర్వాహంతోనే పనుల్లో జాప్యం
- అభివృద్ధి నిధులు వెనక్కి..?




గూడూరు, మేజర్‌న్యూస్ గూడూరు పురపాలక సంఘంలో అధికార పార్టీ నాయకుల అంతర్గత కుమ్ములాటలు అక్రమాల కారణంగా అభివృద్ధి ఎక్కడేసిన గొంగళి అక్కడే చందాన ఉందన్నఅభిప్రాయం వ్యక్తం అవుతోంది. పురపాలక సంఘంలోని 33 వార్డుల అభివృద్ధి ఆదిపత్య పోరు కారణంగా ప్రహసనంగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికలు జరక్క పోవడంతో ప్రత్యేకాధికారి పాలనలో అధికార పార్టీ

మిగతా 2వ పేజీ లో...

## మెక్లీన్స్ క్లబ్ వ్యవహారంలో.. కోర్టు తీర్పుపై హర్షాతిరేకాలు

- సభ్యత్వ నమోదు పై 20 మందికి ఊరట
- మేనకూరు కు ఎదురుదెబ్బ





**నెల్లూరు, మేజర్ న్యూస్** నెల్లూరు నగర నడిబొడ్డులో ఉన్న మెక్లీన్స్‌క్లబ్ వ్యవహారం మరోమారు చర్చనీయాంశంగా మారింది. ఈ క్లబ్ ను 1910లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి రేపాల నరసింహా రెడ్డి ఏడు మంది సభ్యులతో వీటిని ఏర్పాటు చేశారు. దీనికి ఆయన సెక్రెటరీ గా వ్యవహరించారు. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన ఈ క్లబ్ లో జిల్లాకు చెందిన అనేక మంది ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు. ఇక్కడ పేకాట ప్రముఖంగా నిర్వహించేవారు. కాగా సుమారు 20 ఏళ్ళ క్రితం మాజీ డి ఎస్ పి ఇస్కా రవీంద్రారెడ్డి ఇన్చార్జిగా ఉన్న సమయంలో నూతనంగా 600 మందిని సభ్యులుగా నియమించారు. అయితే ప్రస్తుతం సెక్రటరీగా వ్యవహరిస్తున్న మేనకూరు సీతారామిరెడ్డి ఈ సభ్యత్వం చెల్లదని కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఆనం కుటుంబానికి చెందిన మాజీ కార్పొరేటర్ ఆనం రంగ మయూర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన కోర్టు తాజాగా తీర్పును వెల్లడించింది. కోర్టును ఆశ్రయించిన 20 మంది సభ్యులను మెక్లీన్స్‌క్లబ్ సభ్యులుగా పరిగణిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మిగిలిన సభ్యులు కూడా కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. తమకుకూడా సభ్యునిగా అవకాశం కల్పించాలని మిగిలిన సభ్యులు కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. ఈ క్రమంలో ప్రస్తుత సెక్రటరీ మేనకూరు సీతారామిరెడ్డి కూడా ఆయా సభ్యులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నట్లు సమాచారం.

## ఉపాధిహామీ పథకం సక్రమంగా అమలు చేయాలి...

ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి...



చేజర్ల మేజర్ న్యూస్‌గ్రామీణ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఉపాధిహామి పథకం గ్రామాభివృద్ధి దిశగా సక్రమంగా అమలు చేయాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సూచించారు. చేజర్ల ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా గ్రామాభివృద్ధికి కోట్లాది రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు. ఈ పథకంలో దుర్వినియోగానికి తావు లేకుండా పక్కాగా అమలు చేయాలని, ఇందుకు సంబంధించి సరైన నివేదికతో మళ్లీ జరగబోయే మండల సర్వసభ్య సమావేశంలో హాజరుకావాలన్నారు.అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లతో ఉపాధిహామి అధికారులు సమన్వయం చేసుకుని ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు తీర్మానాలు ఇవ్వాలనన్నారు.ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్షలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తగిన ప్రణాళికతో అభివృద్ధి దిశగా ప్రత్యేక పనులను గుర్తించాలన్నారు. మండల అధికారులకు

మిగతా 2వ పేజీ లో...

## రాష్ట్రంలో ఇకపై వైసిపి కనుమరుగే!

- ఇకపై టిడిపిదే విజయం
- ఎంఎల్‌సి అభ్యర్థి పరిచయం



గూడూరు, మేజర్‌న్యూస్ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చరమ గీతం పాడే రోజు ఎంతో దూరంలో లేదని గూడూరు నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా పేర్కొన్నారు. గురువారం మద్యాహ్నం పార్టీ కార్యాలయంలో తూర్పు రాయలసీమ నియోజకవర్గం (పట్టభద్రుల) ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను పరిచయ కార్యక్రమం

మిగతా 2వ పేజీ లో...

# ఉపాధిహామీ పథకం సక్రమంగా అమలు చేయాలి...

పలు సూచనలు, సలహాలు అందచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నవరత్నాల పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. సుమారు రూ.1.60 లక్షల కోట్లతో ఎటువంటి అవినీతికి తావు లేకుండా అర్హులైన లబ్ధిదారులందరికి పథకాలు అందుతున్నాయని తెలిపారు. పరిపాలనపై బాధ్యతగా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పథకాల అమలు పరిశీలనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.దేశంలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. మిగిలిన రాష్ట్రాలు కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను అభినందిస్తున్నాయని పేర్కొన్నారు. కుల, మత, రాజకీయాలకు తావు లేకుండా నవరత్నాల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. మండలంలో ఉన్న సమస్యలపై విలేకర్లు అడిగిన ప్రశ్నలకు ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలను పరిష్కరించుకుంటామని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

కోటి తీర్థం గ్రామ వార్డు సచివాలయం పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. తూర్పు కంభంపాడు గ్రామంలో ఇంటింటా తిరిగి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలిరెడ్డి రమాదేవి జడ్పిటిసి సభ్యులు పీర్ల పార్థసారథి ఇన్చార్జి ఎంపీడీవో విజయ లలిత తాసిల్దార్ శివ కృష్ణయ్య ఉపతాహసిల్దార్ విజయ్ వైయస్సార్ పార్టీ మండల నాయకులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి తూమాటి విజయభాస్కర్ రెడ్డి బూదల్ల వీర రాఘవరెడ్డి కొమ్మి సిద్దుల నాయుడు వేలూరు తిరుపతి నాయుడు తేళ్ల శేఖర్ రెడ్డి ఉగ్గుమూడి రఘురామిరెడ్డి గోనుగుంట రాంబాబు కొమ్మి రమేష్ నాయుడు అన్నలూరి శ్రీనివాసులు నాయుడు తలపనేని జయంతులు నాయుడు చేజర్ల ఎన్నై మరిడి నాయుడు మండల అధికారులు ప్రజాప్రతినిధులు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు దుర్మార్గపు చర్య

**కోటపట్టణ టీడీపీ అధ్యక్షులు, కోట బిట్ 3ఎంపీటీసీ షేక్. షంషుద్దీన్**



కోట మేజర్ న్యూస్తెలుగు వారి ఆత్మగౌరవం ప్రతిబింబిస్తూ స్వర్గీయ ఎన్టీఆర్ నెలకొల్పిన హెల్త్ యూనివర్సిటీకి చంద్రబాబు నాయుడు ఆమహానేత ఎన్టీఆర్ పేరు పెడితే తర్వాత దానికి "డాక్టర్" అనే పదాన్ని చేర్చి స్వర్గీయ వైస్సార్ యావత్ తెలుగు జాతిని ఎన్టీఆర్ ను గౌరవించారనికోటపట్టణ టీడీపీ అధ్యక్షులు, కోట బిట్ 3ఎంపీటీసీ షేక్. షంషుద్దీన్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు దుర్మార్గపు చర్య, అనాలోచిత, అసంబద్ధ చర్య గ పేర్కొన్నారు. కానీ స్వర్గీయ వైస్సార్ తనయుడైన మీరు మొన్న "విదేశీ విద్యానిధి" పథకానికి "అంబేద్కర్" పేరును తొలగించి మీ పేరు పెట్టుకుని అంబేద్కర్ను కూడ అవమానించారన్నారు . ఇప్పుడు హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించి మీ తండ్రి పేరును పెడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం, అన్న నందమూరి తారక రామారావును, తెలుగు జాతిని అవమానిస్తున్నారన్నారు.ఈ చర్యలతో జగన్మోహన్ రెడ్డి శాశ్వతంగా చరిత్రహీనుడు గా మిగిలిపోతారన్నారు.. మిమ్మల్ని చివరికి మీ తండ్రి స్వర్గీయ రాజశేఖరరెడ్డి ఆత్మ కూడా క్షమించదన్నారు.చెరిపితే చరిత్ర చెరిగిపోదు,ఆ చరిత్ర పేరు %చీ=%. ఎన్టీఆర్ పేరు మార్చడం అంటే ముమ్మాటికీ తెలుగు జాతిని అవమానించడమే. తెలుగు జాతికి వన్నె తెచ్చిన %చీ=% మీరిచ్చే గౌరవం ఇదేనా?మీ మొండి వైఖరి ని వదిలి ఇప్పటికైనా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవలసినదిగా ఈ ప్రభుత్వాన్ని తెలుగు యువత తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని పక్షంలో తెలుగుదేశం పార్టీ, నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమిస్తామన్నారు.

# గూడూరుకు గుదిబండగా నాయకులు

నాయకులు ఆడింది ఆట పాడింది పాటగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులు సైతం తా అంటే తందాన అంటూ నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తే పనిలోనే కాలయాపన చేశారన్న విమర్శలు ఉన్నాయి. నాయకుల కనుసన్నల్లో పురపాలక సంఘంలోని కోట్లాది రూపాయల నిధులు రకా రకాల పనుల పేరుతో హారతి కర్పూరంలా కరిగి పోగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వినియోగించు కోలేని పరిస్థితి నెలకొంది. పురపాలక సంఘంలోని అన్ని వార్డులకు గత సంవత్సరం ఫిబ్రవరి నెలలోనే రూ. 6.6 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకుటెండర్లు పిలిచి ఖరారు చేశారు. అప్పటి నుంచి ఆ పనులు చేయించు కోవడంలో పురపాలక సంఘ అధికారులు కూడ అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో గుత్తేదారుకు వర్క్ ఆర్డర్లు ఇవ్వకుండా తాత్సారం చేసినట్లు తెలుస్తోంది. టెండర్లు 262/20-2021, 263/20-2021, 264/20-2021, 265/20-2021, 266/20-2021, 267/20-2021, 268/20-2021 నంబర్లతో టెండర్లు దాదాపు రూ. 6.6 కోట్ల రూపాయలకు పిలవడం జరిగింది. వీటిని తేది 19/4/21న పురపాలక సంఘ అందుకోగా 21/6/21న ఖరారు చేస్తూ గుత్తేదారుకు సమాచారం ఇచ్చారు. అయితే అప్పటి నుంచి ఈ పనులకు వర్క్ ఆర్డర్లు ఇవ్వడంలో అలక్ష్యం ప్రదర్శిస్తూ కాలయాపన చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారు పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చినా పురపాలక సంఘం అధికారులు మీనమేషాలు లెక్కిస్తూ వచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానిక నాయకులు ప్రమేయం కారణంగానే పనులు చేపట్టలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో భాగంగా ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. అందులో భాగంగా గూడూరు పురపాలక సంఘానికి 33 వార్డులకు 6.6 కోట్ల రూపాయలు మంజూరు చేసారు. అయితే గతంలో మంజూరు చేసిన పనులు ప్రారంభం కాక పోగా ఆ టెండర్లు కూడ రద్దు చేయలేదని తెల్సింది. వార్డుల్లో అభివృద్ధి పనులను గుర్తించి అప్పట్లోనే అంచనాలు తయారు చేసి ప్రభుత్వం నుంచి టెండర్లు పిలవడం ఖరారు చేయడం జరిగింది. నాయకులు గుత్తేదారుకు పనులు అప్పగించకుండా సాగించిన అడ్డదారులు ప్రస్తుతం సచివాలయాలకు మంజూరు చేసిన నిధులు వినియోగానికి ప్రతిబంధంగా మారినట్లు తెలుస్తోంది. శాసనసభ్యుడు గడప గడపకు కార్యక్రమంలో భాగంగా పర్యటించే సమయంలో ఆయా వార్డుల్లో గుర్తించి ఇచ్చిన ప్రతిపాదనలకు అధికారులు నిధులు ఖర్చు చేయాలని ప్రభుత్వం పేర్కొనడం తెల్సిందే. ఇక్కడే సమస్య ఉత్పన్నం అవుతున్నదని ఇప్పటికే అభివృద్ధి పనుల ప్రతిపాదనలను ఆమోదించి టెండర్లు ఖరారు చేయగా ఇపుడు కొత్తగా వార్డుల్లో ఏ పనులు గుర్తించి ప్రతిపాదనలు పంపుతారని చర్చలు సాగుతున్నాయి. ఖరారు చేసిన టెండర్లు రద్దు చేయకుండా అదే పనులకు మరలా ప్రతిపాదనలు ఇచ్చి నిధులు మంజూరు చేయడం కుదరదని అధికారులు పేర్కొంటున్నారు. మరోపక్క సచివాలయాల పరిధిలో నామమాత్రంగా పనులు చేసి నిధులు స్వాహా చేసే ప్రయత్నాలు సాగుతున్నట్లు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. పురపాలక సంఘ అధికారులు గతంలో టెండర్లు పొందిన గుత్తేదారును రద్దు చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెల్సింది. నాయకులు నిర్వాహంతో పురపాలక సంఘంలో అభవృద్ధి నిధులు పుష్కలంగా ఉండీ చేసుకోలేని దుస్థితి నెలకొంది. నాయకుల అక్రమాలకు వత్తాసు పలుకుతూ అధికారులు అలక్ష్యం వహిస్తార పురపాలక సంఘం అభివృద్ధికి మంజూరైన నిధుల వినియోగానికి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం సబబుకాదు

దొరవారిసత్రం( సూర్య) మేజర్ న్యూస్:- రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదం తెలిపిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు విషయం పునరాలోచించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పై దొరవారి సత్రం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులునాయుడు గురువారం మండిపడ్డాడు ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు 1986లో యూనివర్సిటీ స్థాపిస్తే 1998లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ యూనివర్సిటీ కి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ గా నామకరణం చేయడం జరిగినది స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ కే మాత్రం ఆస్తి కాదని యావత్ ప్రపంచం ఆయనను దైవంగా భావిస్తూ ఉండటం జరుగుతుందని అన్నారు యావత్ ప్రజానీకం అభిమానించే స్థాయి నుంచి గుండెల్లో గుడి కట్టుకొని ఆయనను ఆరాధించే స్థాయికి పేరు తెచ్చుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు అలాంటి మహనీయుడు ఎన్టీఆర్ పేరు మార్చడం ఎంత దుర్మార్గం పని అంటూ ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి సిగ్గుచేటని అన్నారు ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని తెలుగువారి ఆకాంక్ష అలాంటి తెలుగు వైభవ కలిగిన మహనీయుడును జగన్మోహన్ రెడ్డి అవమానపరచడం ద్వారా జగన్మోహన్ రెడ్డి చరిత్ర హీనుడుగా మిగిలిపోతాడు అని అన్నారు ఇప్పటికైనా జగన్మోహన్రెడ్డితనతప్పుడునిర్ణయాన్నిఉపసంహరించుకోకపోతే తెలుగు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మండిపడ్డాడు

# రాష్ట్రంలో ఇకపై వైసిపి కనుమరుగే!

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చి వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీగా పెరు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు ప్రజలను తాకట్టు పెట్టడమేనని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్య అతిథులు గా టీడీపీ నేత టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెంచల బాబు యాదవ్, టీడీపీరాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా పార్టీకార్యాలయం సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు,ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పు జివో ప్రతులను దగ్ధం చేసి ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేసి హోరెత్తించారు. డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనైతిక, అనారోగ్య రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తన తండ్రిపై అంత ప్రేముంటే కొత్త సంస్థను స్థాపించి దానికి ఆయన పేరు పెట్టుకుంటే ఎవరూ తప్పు పట్టరన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పున: పరిశీలించుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. తెలుగు ప్రజల హృదయాల్లో ఉన్న ఎన్టీఆర్ జ్ఞాపకాలను చెరిపివేయలేరని,ఎన్టీఆర్, వైఎస్సార్ ఇద్దరూ విశేష ప్రజాదరణ సంపాదించిన గొప్ప నాయకులు ఈ రకంగా ఒకరి పేరు తీసి ఒకరి పేరు పెట్టడం ద్వారా తెచ్చే గౌరవం వైఎస్సార్ స్థాయిని పెంచదన్నఅదే సమయంలో ఎన్టీఆర్ స్థాయిని తగ్గించదని తెలిపాడు. టీడీపీ నేత డాక్టర్ పనబాక కృష్ణయ్య మాట్లాడుతూ హెల్త్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ అనిగుర్తుచేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఎన్టీఆర్ మీద గౌరవంతో డాక్టర్ ఎన్టీఆర్ మెడికల్ హెల్త్ వర్సిటీగా నామకరణం చేశారని చెప్పారు. ఆ పేరును నేడు జగన్ మార్చడం దురదృష్టకరమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడి పునర్జింప చేసిన మహా నాయకుడు, తెలుగు ముద్దుల బిడ్డ ఎన్టీఆర్ అని అన్నారు. హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్కు టిడిపి అధినేత చంద్రబాబు ఫిర్యాదు చేసినట్లు గూడూరు నియోజకవర్గ పరివేక్షణ అధ్యక్షుడు షేక్ కరి ముల్లా తెలిపారు. ఏపి శాసనసభలో ప్రవేశపెట్టిన జీవో ను ఉప సంహరించుకోవాలి అనీ కోరారు. తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం తధ్యమని అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గూడూరు టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ టీడీపీ ఇంచార్జ్ , మండల అధ్యక్షుడు,టిడిపి అనుబంధ సంఘాలు, బూత్ కన్వీనర్, గ్రామ స్థాయిలో గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదు చేసే విధంగా కృషి చేయాలి అనీ కోరారు. ప్రతీ టీడీపీ కార్యకర్త,టీడీపీ నేత కష్టపడి కృషి చేస్తే తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం నల్లేరు పై నడక అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ కార్యదర్శి నరసింహా యాదవ్, టీడీపీ గూడూరు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర రాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు బిల్లు చెంచు రామయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,సోమిశెట్టి చెంచు రామయ్య, పలగాటి భాస్కర్ రెడ్డి,గోను శివ కుమార్, చిట్ట మూరు మండల టీడీపీ అధ్యక్షుడు గణపర్తి కిషోర్ నాయుడు, వాకాడు మండల టీడీపీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్, చిల్లకూరు టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, వాకా భాస్కర్ రెడ్డి, షేక్ ష%శీ%షుద్దీన్, షేక్ తాజుద్దీన్,ఇజ్రాయెల్ కుమార్,పల్లె కోటేశ్వరరావు, టీడీపీ నాయకురాలు మట్టం శ్రావణి,టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,టీడీపీ అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఆటల పోటీలు



విజేతలకు బహుమతులు

దక్కిలి మండలం సూర్య మేజర్ న్యూస్ మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల క్రీడా ప్రాంగణంలో 14 సంవత్సరాల నుండి 17 సంవత్సరముల వయస్సు గల బాలబాలికలకు మండల స్థాయి ఆటల పోటీలు గురువారం జరిగాయి ఈ క్రీడలలో మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల మరియు గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం దక్కిలి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం ఎం సుబ్రహ్మణ్యం మండల కో ఆర్డినేటర్ ఆర్ వెంకటయ్య ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు గోను రాజశేఖర్ ఉపాధ్యక్షుడు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి దక్కిలి గ్రామ సర్పంచి శనగ వే మక్కా ఎంపీటీసీ మొలకల వెంకట రమణమ్మ మండల విద్యాశాఖ అధికారి కె వెంకటేశ్వర్లు బి వడ్డిపల్లి హెచ్ఎం జగదీష్ బాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి సుమతి ఎంపీడీవో ఆఫీస్ ఏవో డి అనురాధ ఉన్నత పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు మరియు స్థానిక వైసీపీ నాయకులు భాస్కర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి పాల్గొని క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు.

## వైఎస్సార్ భీమా తక్షణ సాయం రూ 10 వేలు అందజేసిన ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



నాయుడుపేట రూరల్ సూర్య మేజర్ న్యూస్:వైఎస్సార్ భీమా తక్షణ సాయం 10 వేల రూపాయలను నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి గురువారం బాధితులకు అందజేశారు.నాయుడుపేట మండలం పూడేరు గ్రామానికి చెందిన బట్టా చెంగయ్య గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో వైఎస్సార్ భీమా తక్షణ సాయంను మృతుని భార్య చెంగమ్మకు 10 వేల రూపాయలను ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి వారి నివాసానికి వెళ్లి అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వై ఎస్సార్ భీమా రూ 5 లక్షలకు గాను రూ 10 వేలు బాధిలకు అందించినట్లు తెలిపారు.4 లక్షల 90 వేల రూపాయలు త్వరలో బాధితుల అకౌంట్ లో జమ కానున్నట్లు తెలియజేశారు.ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ భీమా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఆమె వెంట వి ఆర్ ఓ పద్మనాభ రెడ్డి,కార్యదర్శి సాయి,వెల్ఫేర్ అసిస్టెంట్ వినోద్,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## బిసి రైతుల పై దాడి చేసిన వారిని శిక్షించాలి - సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు: లీలాకృష్ణ యాదవ్




నెల్లూరు ప్రెస్ క్లబ్ మేనేజర్ : సెప్టెంబర్ 22మర్రిపాడు మండలం కృష్ణాపురం గ్రామంలోని బీసీ సామాజికవర్గం దూదేకుల కులానికి చెందిన షేక్ అబ్దుల్ అనే రైతు పై తన పొలం అమ్మాలని అదే గ్రామానికి చెందిన రవిరెడ్డి అనే వ్యక్తి ఒత్తిడి చేస్తూ, దాడి చేయడం జరిగిందని, ఈ దాడిని ఖండిస్తూ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు లీలాకృష్ణ యాదవ్ గురువారం నెల్లూరు ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్ అబ్దుల్ అనే రైతుకు వారి తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన మూడు ఎకరాల పొలము అదే గ్రామంలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రవి రెడ్డి అనే వ్యక్తి పొలాన్ని తనకు అమ్మాలని ఒత్తిడి చేయడంతో అందుకు అంగీకరించను వారిపై వారి కుటుంబ సభ్యుల పై దాడి చేయడం అమానుషం అన్నారు. వారిపై దాడి చేసిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధితులకు రక్షణ కల్పించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వారికి అండగా ఉండి పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ రీనా, కె. లక్ష్మణ్ రాజు, ఎస్. చంద్రశేఖర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## వాలంటీర్లకు బయోమెట్రిక్ డివైసులు పంపిణీ

అనంతసాగరం (సూర్య మేజర్ న్యూస్)అనంతసాగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వాలంటీర్లకు మండల పరిషత్ అధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ బయోమెట్రిక్ డివైసులను అందజేశారు. గతంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ సమావేశంలో వాలంటీర్లు బయోమెట్రిక్ డివైసులు కోరడంతో గ్రామ వార్డు సచివాలయం డిపార్ట్మెంట్ వారు వాటిని పంపడం జరిగింది. పడమటి ఖమ్మంపాడు, దేవరాయపల్లి బిట్ వన్, కొత్తపల్లి, బొమ్మ వరం సచివాలయాలకు 25 డివైసులు అందజేయడం జరిగింది. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సహకారంతో వాటిని మంజూరు చేయడం జరిగిందని ఎంపీడీవో మధుసూదన్ రావు తెలిపారు.



## ఇస్కపాలెం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జెసి...

వెంకటాచలం సూర్య న్యూస్..వెంకటాచలం మండలంలోని ఇసుక పాలెం గ్రామ సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ రోణంకి కుర్మానాథ్ గురువారం అకస్మిక తనిఖీ చేశారు.సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా యూనిఫామ్ వేసుకోవాలని తెలిపారు. సచివాలయం, ఆర్బికె, నిర్మాణాలు హౌసింగ్ ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుస్మితారెడ్డి,ఆర్ఐ శివ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పట్టుబడిన వాహనాలు వేలం

గూడూరు, మేజర్‌న్యూస్ మత్తు పదార్థాలు తరలిస్తూ వివిధ సంఘటనల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 27న వేలం వేయనున్నట్లు సెబ్ సిఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గూడూరు సెబ్ స్టేషన్ పరిధిలో ఎపి ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం వివిధ కేసులలో పట్టుబడిన ఆరు ( ఒక ఆటో, 5 ద్విచక్ర వాహనాలు) వాహనాలను వేలం వేస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు సెబ్ స్టేషన్‌లో సంప్రదించి బహిరంగ వేలంలో పాల్గొన వచ్చన్నారు.

## ఆరుతడి పంటలతో అధిక లాభాలు..

మనుబోలు సూర్య మేజర్ న్యూస్ :-ఆరుతడి పంటల ద్వారా రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని నెల్లూరు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఓబయ్య అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వీరంపల్లి, జట్ల కొండూరు గ్రామాలలో గురువారం ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంత రైతులు నీరు అధికంగా అవసరమయ్యే వరి కాకుండా ఆరుతడి పంటలైన ప్రత్తి, మొక్కజొన్న, పెసర, కొర్రలు, రాగులు తదితర పంటలను సాగు చేయాలని సూచించారు. ఆరుతడి పంటలతో మంచి లాభాలు ఆర్జించడంతోపాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్ జహీర్, రైతు శిక్షణా కేంద్రం ఏఓ శిరీష, వీఏఏలు ఇర్షాద్. శ్రీదేవి పాల్గొన్నారు.

## నాడు-నేడు నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి

నాయుడుపేట(రూరల్) సూర్య మేజర్ న్యూస్: నాయుడుపేట మండల పరిధిలోని పుడేరు గ్రామంలో నాడు-నేడు ద్వారా నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల నిర్మాణ పనులను నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఉద్దేశంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని ఉద్దేశంతో నాడు-నేడు ద్వారా పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.



## హెల్త్ యూనివర్సిటీ కి ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్ కపట గౌరవం వెల్లడిస్తున్నారు

### లక్ష్మీపార్వతి స్పందించాలి

### తిరుపతి పార్లమెంటు జిల్లా టీడీపీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి




కోట మేజర్ న్యూస్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఉన్న నందమూరి తారక రామారావు పేరు ను తొలగించి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్టీఆర్ పై తనకు ఎనలేని గౌరవం ఉందని కపట గౌరవాన్ని వెల్లడిస్తున్నారని జగన్ పై తిరుపతి పార్లమెంటు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. తెలుగుజాతి గర్వించదగిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైద్య విద్యకి ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయగా, 1996లో ఆ విశ్వవిద్యాలయానికి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ పేరు పెట్టారని తెలిపారు. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించడంతో అప్పటి ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నప్పుడు కృష్ణా జిల్లాకి ఎన్టీఆర్ పేరు పెడతామని ఇచ్చిన హామీ మేరకు ఇటీవలి కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో కృష్ణా జిల్లాను విడగొట్టి ఎన్టీఆర్ పేరుతో జిల్లాను ఏర్పాటు చేసి తమకు ఎన్టీఆర్ పై ఎనలేని గౌరవం ఉందని వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రకటన బూటకం అని తేలిందన్నారు. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరును తొలగించి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టేందుకు అసెంబ్లీలో ప్రతిపాదించిన బిల్లుపై మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అబద్దాలు చెబుతూ తన చర్యను సమర్థించుకోవడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని ఆర్భాట ప్రకటనలు ,శంకుస్థాపనలు చేసి కేంద్రం మంజూరు చేసిన మూడు వైద్య కళాశాల నిర్మాణం మాత్రమే చేపడుతూ మిగిలిన వైద్య కళాశాలలో పురోగతి లేకుండా చేసి రాష్ట్ర ప్రజలను అబద్దాలతో తప్పుతోవ పట్టిస్తున్నారని విమర్శించారు. వైకాపా పాలన ప్రారంభమైన నాటి నుండి అనేక ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ధ్వంసం, తొలగింపు జరుగుతున్నా స్పందించని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించి వైయస్సార్ పేరు పెట్టడం పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదని తన నిర్ణయం ద్వారా తన నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నట్టు రుజువు చేసుకున్నారని ఎద్దేవా చేశారు.వైద్య విశ్వవిద్యాలయానికి సంబంధించిన 450 కోట్లను మళ్లించడమే కాక విశ్వవిద్యాలయ నిర్వహణకు కూడా నిధులు లేకుండా చేసి ఎన్టీఆర్ను వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పుడో అవమానించారని ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా ఎన్టీఆర్ అంటేగౌరవం అని చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని అన్నారు.ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించడం పట్ల నిరసనగా అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తన పదవికి రాజీనామా చేయడం సహ అనేకమంది వైకాపా నాయకులు సైతం వైకాపా ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని కోరినా కూడా ప్రభుత్వ నిర్ణయంలో మార్పు లేకపోవడం శోచనీయమన్నారు. అలాగే తన భర్త తన భర్త అంటూ ఎన్టీఆర్ ను పదేపదే ప్రస్తావించే లక్ష్మీపార్వతి ఇంకా ఈ చర్య పట్ల స్పందించకుండా పదవి పట్టుకు వేలాడటం రాజకీయ దాసోహానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికే అనేక అనాలోచిత ప్రజాస్వామిక ప్రజా వ్యతిరేక దుర్మార్గమైన దౌర్జన్యకర నిర్ణయాలతో ప్రజల ఆగ్రహానికి గురవుతున్న వైకాపా ప్రభుత్వం వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించి వైయస్సార్ పేరు పెట్టడంతో రాబోవు కాలంలో తగు మూల్యం చెల్లించుకోక తప్పదని రాధాకృష్ణారెడ్డి హెచ్చరించారు.

# రీ సర్వేలో అనధికార స్థలాలు గుర్తించండి



### - కమిషనర్ హరిత.

కార్పొరేషన్, మేజర్ న్యూస్‌రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా నగర వ్యాప్తంగా జరగనున్న రీ సర్వేలో అనధికార స్థలాలు గుర్తించి, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సచివాలయం వార్డు ప్లానింగ్ %ఱ% రెగులేషన్ కార్యదర్శులను నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో రీ సర్వే 4వ రోజు శిక్షణ తరగతులకు కమిషనర్ గురువారం హాజరై సమీక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలో ప్రారంభం కానున్న రీ సర్వే ప్రక్రియతో నగరంలోని అనధికార లే అవుట్లు, భవనాలను గుర్తించి కార్పొరేషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ పథకం యజమానుల వివరాలను సంబంధిత అధికారులకు నివేదించడంతో పాటు అనుమతులు మంజూరు కాని లే అవుట్ల యజమానులకు అవసరమైన పత్రాలను సమర్పించి, దరఖాస్తులు పూర్తి చేయాలని సూచించారు. ఈ ఏడాది అక్టోబర్ 31 లోపు ఎల్.ఆర్.ఎస్ పథకంలో అన్ని పాటర్న్స్, అప్లికేషన్ లను పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్డు మార్జిన్ ఆక్రమణలు, ప్రకటనలు, అక్రమ నిర్మాణాలను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రయివేట్ అంబులెన్సుల పై చర్యలేవి



### - ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం

గూడూరు, మేజర్‌న్యూస్‌వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకుందని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ విమర్శించారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం గూడూరు ఏరియా ఆసుపత్రి వద్ద మృతదేహాన్నితరలించే విషయంలో ప్రయివేట్ అంబులెన్సు నిర్వాహకులు వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వైసీపీ నాయకులు నోటికి వచ్చినట్టు అవగాహన రాహిత్యంతో పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమన్నారు. ఎన్నికల ముందు మహిళలకు ఏమైనా జరిగితే గన్ను కంటే ముందు జగనన్నవస్తాడని చెప్పిన వైసీపీ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే నేడు రాష్ట్రంలో ప్రతిరోజూ మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాల పై నోరు విప్పాలని సవాల్ చేసారు. రహదారులు, మద్యపాన నిషేధం, %ఙూ% రద్దు, ప్రత్యేక హోదా విషయాలను పక్కన పెట్టి దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మంత్రులు, మాజీ మంత్రులు నోరు అదుపులో ఉంచుకోవాలని హెచ్చరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు ఐనా గూడూరు లో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం మూడు అంగుళాలు కూడా జరగలేదని, పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల గురించి మునిసిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. అనంతరం జనసేన పార్టీ ఐటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు స్వరూప్ మాట్లాడుతూ సీఎం జగన్ అట్టహాసంగా వేల కొద్దీ 104,108 వాహనాలను ప్రారంభించిన అవసరానికి అవి అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. జగన్ రెడ్డి మెప్పు కోసం పవన్ కళ్యాణ్ ని విమర్శించడం మానుకొని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు ఇమ్రాన్, సనత్, శంకర్, శివ, సాయి ఉన్నారు.

# రోటరీ ఆద్వర్యంలో మోక్షదామంలో మొక్కలు



గూడూరు, మేజర్‌న్యూస్ గూడూరు పట్టణ రోటరి క్లబ్ ఆధ్వర్యంలో అల్లారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి రోటరి మోక్ష దామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గూడూరు పురపాలక కమీషనర్ తోట సాయినాథ్ హాజరై చెట్లు నాటు కార్య క్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కమీషనర్ ప్రసంగిస్తూ 'రోటరి కార్యక్రమములు ప్రశంసనీయమని, వారిని ప్రోత్సహించుటకు పురపాలక సంఘం ఎల్లప్పుడు అందు బాటులో ఉంటుందని తెలిపారు. రోటరీ అధ్యక్షుడు కిరణ్ చక్రవర్తి మాట్లాడుతూ మోక్షదామం ను మా రోటరీ సభ్యుల సూచనలు తీసుకుని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. రోటరీ మోక్షదామం కమిటీ చేర్మెన్ మయూరి శ్యామ్ యాదవ్ ప్రసంగిస్తూ కరోన సమయములో మోక్ష దామం పనులు వీలు కాలేదని, ప్రస్తుతం పునర్నిర్మాణ పనులు మొదలుపెట్టి, అనతి కాలములో మోక్షదామంను సుందరంగా తీర్చిదిద్దుతామని, ఈ పనులలో నెల్ కాస్ట్ సంస్థ సేవలు అమోఘమని తెలిపారు. సీనియర్ రోటేరియన్ దశరథ రామ రెడ్డి ప్రసంగిస్తూ, ఈ మోక్ష దామం మా రోటరీ క్లబ్ ముఖ్యమైన ప్రాజెక్టు అని దీనిని మరింత అభివృద్ధి చేస్తామని, మునిసిపల్ పారిశుధ్య కార్మికుల పని కష్టాన్ని గుర్తించి మా రోటరీ సీనియర్ రొటేరియన్ దశరథ రామి రెడ్డి దాతృత్వం తో సంవత్సరం లో ఒక రోజు రొటరీ తరుపున వోకేషనల్ అవార్డు, పారితోషికము ఇవ్వబడునని తెలియచేసారు. సీనియర్ రొటేరియన్ పి.వి. కృష్ణయ్య ప్రసంగిస్తూ మోక్షదామం మరింత సుందరంగా తీర్చి దిద్దేందుకు రోటరీ సభ్యుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆకాంక్షించారు. నెల్ కాస్ట్ జియం రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ మోక్షదామంకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మా సంస్థ ఎప్పుడూ ముందుంటదని తెలిపారు. రోటరీ కార్యదర్శి రవికుమార్ కూడా ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కె. చంద్రమోహన్, ఎన్. బాలకృష్ణంరాజు, జి.జి. నాయుడు, నాగసునీల్, బి రాంప్రసాద్, నెల్ కాస్ట్ పి ఆర్ ఓ శివకుమార్ , నెల్ కాస్ట్ సెక్యూరిటీ అధికారి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు

## మార్చడం సబబుకాదు

సీతారామపురం( సూర్య) మేజర్ న్యూస్:- రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదం తెలిపిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు విషయం పునరాలోచించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పై సీతారామపురం పంచాయతీ సర్పంచ్ కొడవటి కంటి భాగ్య కుమారి గురువారం మండిపడ్డాడు ఈ సందర్భంగా భాగ్య కుమారి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు 1986లో యూనివర్సిటీ స్థాపిస్తే 1998లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ యూనివర్సిటీ కి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ గా నామకరణం చేయడం జరిగినది స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ కే మాత్రం ఆస్తి కాదని యావత్ ప్రపంచం ఆయనను దైవంగా భావిస్తూ ఉండటం జరుగుతుందని అన్నారు యావత్ ప్రజానీకం అభిమానించే స్థాయి నుంచి గుండెల్లో గుడి కట్టుకొని ఆయనను ఆరాధించే స్థాయికి పేరు తెచ్చుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు అలాంటి మహనీయుడు ఎన్టీఆర్ పేరు మార్చడం ఎంత దుర్మార్గం పని అంటూ ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి సిగ్గుచేటని అన్నారు ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని తెలుగువారి ఆకాంక్ష అలాంటి తెలుగు వైభవ కలిగిన మహనీయుడును జగన్మోహన్ రెడ్డి అవమానపరచడం ద్వారా జగన్మోహన్ రెడ్డి చరిత్ర హీనుడుగా మిగిలిపోతాడు అని అన్నారు ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తనతప్పుదునిర్ణయాన్నిఉపసంహరించుకోకపోతే తెలుగు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని మండిపడ్డా రు . తెలుగుదేశం పార్టీ 14 సంవత్సరాలు అధికారం లో ఉన్నప్పుడు ఉన్న వారి పేర్లు తీసేసి ఎన్టీఆర్ పేరు ఎక్కడైనా పెట్టారా అని ప్రశ్నించారు .కడపకు వైఎస్ఆర్ కడప అని గత ప్రభుత్వంలో జీవో తెస్తే చంద్రబాబు వచ్చిన తర్వాత ఆ పేరు ఎక్కడైనా మార్చారని ప్రశ్నించారు. రాముడు కృష్ణుడు లాంటి ఎన్నో ఎన్నో రూపాలకు జీవం పోసిన మహోన్నతమైన మైన వ్యక్తి ఎన్టీఆర్ అని ఈరోజు జగన్మోహన్ రెడ్డి ఆయన పేరును ప్రజలు మరిచిపోయేలా చేయాలని చూస్తున్నారని . ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు పేరు కాదని ప్రతి పేద బడుగు వర్గాల గుండెల్లో గుండెచప్పుడు లాంటి ధ్వని అని దీనిని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గుర్తించుకోవాలని తెలిపారు . జగన్మోహన్ రెడ్డి చేసే ఇలాంటి చేరడం వల్ల టి ఆర్ పేరు ఎవరెస్టు శిఖరం అంత ఎత్తుకు పోతుంది తప్ప దిగజారిపోదని తెలిపారు. ఎవరో పెట్టిన యూనివర్సిటీల పై ఉన్న వారి పేర్లు తీసివేసి వైఎస్ఆర్ పేరు పెట్టడం కాదని నిజంగా దమ్ము ధైర్యం ఉంటే యూనివర్సిటీని నెలకొల్పి అప్పుడు వైఎస్ఆర్ పేరు పెడితే ప్రజలు హర్షిస్తారని తెలిపారు. ఈరోజు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ చేయాలని జీవో తేవడం నిజంగా వైఎస్ఆర్ ఆత్మ సైతం శోభిస్తుందని దీనిని పైనున్న వైఎస్ఆర్ సైతం బాధపడతారని తెలిపారు. ఇచ్చిన జీవో ను ఉపసంహరించుకుంటే రాష్ట్ర ప్రజలు మెచ్చుకుంటారని తెలిపారు.

## మండలంలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి



వింజమూరు మేజర్ న్యూస్వింజమూరు మండలంలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులు కు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వి స్వరూప అని తెలిపారు ఖాళీలు వివరాలు ఊటుకూరు ఎస్సీ జనరల్ ఒకటి చాకలకొండ బీసీ జనరల్ 2 వింజమూరు బీసీ జనరల్ 2 బీసీ మహిళ ఒకటి ఓసి జనరల్ ఒకటి ఓసి మహిళ ఒకటి మొత్తం 8 ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు అర్హులైన అభ్యర్థులు పదవ తరగతి పాస్ అయి ఉండాలి స్థానిక నివాసుడే ఉండాలి 18 నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలి నిబంధనల మేరకు రిజర్వేషన్లు వర్తిస్తాయని ఆమె తెలిపారు మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు ఆసక్తికరమైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె తెలిపారు దరఖాస్తుకు నేడే చివరి తేదీగా తెలిపారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు దరఖాస్తులు పరిశీలన 27వ తేదీన ఇంటర్వ్యూలు 28న మరియు 29 ఎంపికైన వాలంటీర్లు 30వ తేదీ నుండి విధుల్లోకి చేరాలని ఆమె సూచించారు

# శునకమా కరవకుమా!





వింజమూరు మేజర్ న్యూస్శునకమా కరవకుమా అని వింజమూరు గ్రామ ప్రజలు బెంబేలెత్తుతున్నారుగ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట భయానకంగా మారుతున్నాయి. విశ్వాసానికి కేరాఫ్ అడ్రస్గా నిలిచే కుక్కలు ఇప్పుడు దాడులు చేస్తున్నాయి. ఉదయగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 8 మండలాలు ఉండగా, ప్రతి మండల పరిధిలోని గ్రామంలో సుమారు 400 నుంచి 500 వరకు వీధి కుక్కలు ఉన్నాయి. గ్రామాల్లో స్వేచ్ఛగా స్వైర విహారం చేస్తూ, కనబడినవారిపై దాడి చేస్తుండడంతో ప్రజలు కంటి మీద కునుకు లేకుండా పోయింది. వింజమూరు గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. వింజమూరు మండలాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. వింజమూరు మండలంలో కుక్క కాటుకు గురవుతున్న బాధితుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. కుక్కల సమస్యకు నిలయంగా వింజమూరు మండలం నిలుస్తుంది తాజాగా సోమవారం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పై కుక్కలు గుంపుగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి.వింజమూరు మండలం లో కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. రాత్రిపూట అయితే బైక్లపై వెళ్లాలంటే భయపడుతూ వెళ్లాల్సి వస్తుంది మొరుగుతూ బైకులు వెంకట పడుతూ తరుముతుండగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి గ్రామాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సేద తీరుతున్నాయి. పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారిపై కుక్కలు దాడికి పాల్పడుతుండటంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.వింజమూరు మండలం లో కుక్కల బెడద నుండి కాపాడాలంటూ గ్రామస్తులు కోరుతున్నారు వీటి నియంత్రణ చేయాలని వాటినుండి మమ్మల్ని కాపాడాలని పంచాయతీ పరిధిలోని అధికారులను గ్రామ ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రిలో కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు

## దగదర్తి సచివాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ

మేజర్ సూర్య న్యూస్.. దగదర్తి సచివాలయాన్ని గురువారం కావలి ఆర్డిఓ శీనానాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందిని ఉద్దేశించి ఆర్డిఓ మాట్లాడుతూ సచివాలయంకు విచ్చేసి వారిపట్ల సత్ప్రవర్తనగా మెలిగి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ఇన్చార్జ్ తహశీల్దార్ లక్ష్మి నారాయణ, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన భవనాల ప్రారంభోత్సవం నేడు

వింజమూరు మేజర్ న్యూస్వింజమూరు మండల పరిధిలోని ఊటుకూరు పంచాయతీలో ఉన్న ప్రభుత్వ భవనాలను ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్సూర్ నుండి ట్రైనీ కలెక్టర్లు ఊటుకూరుకు అభివృద్ధి అధ్యయన నిమిత్తం విచ్చేయనున్నారని మన రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన అభివృద్ధి స్వయంగా పరిశీలించి ఒక నివేదికను రూపొందిస్తారని కనుక మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరును తేవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట డ్రామా పిడి కె సాంబశివారెడ్డి, ఎమ్మార్వో చొప్ప రవీంద్రబాబు ,ఎంపీడీవో స్వరూప రాణి, ఏపీవో నాగరాజు, ఏపీఎం రోజ్, ఎంఈఓ మాలకొండ రావు, పి ఆర్ ఏ ఈ తిరుమలయ్య, వింజమూరు ఎస్సై జంపానీ కుమార్, పి ఎస్ ఎస్ అధ్యక్షులు



జూపల్లి రాజారావు, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులు రెడ్డి, నీలం సంజీవరెడ్డి ,అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి భయపు రెడ్డి విజయ్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో సింగయ్య



దొరవారిసత్రం( సూర్య) మేజర్ న్యూస్:- తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోనిపోలిరెడ్డిపాలెం సచివాలయాన్ని గురువారం ఎంపీడీవో సింగయ్య ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతిరోజూ సాయంత్రం 3 గం నుండి 5 గం.ల వరకు సచివాలయ సిబ్బంది సందర్శకులుకు తప్పనిసరిగా అందుబాటులోఉండాలనిసూచించడంజరిగింది.సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు చక్కగా పని చేయడం వల సచివాలయం ఎపి సేవ సర్వీసులు అందించుటలో జిల్లాలోనే నాలుగవ స్థానంలో ఉండటాన్ని గుర్తించి అభినందించడం జరుగింది. సచివాలయంలో లభించే లామినేషన్ సేవలు, రైల్వే సేవలు, విద్యుత్ బిల్లులు చెల్లింపు తదితర సేవలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయం సిబ్బందికి తెలియజేయడం జరిగింది అనంతరం పోలిరెడ్డిపాలెం గ్రామ పరిధిలో ఉన్న చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు ఇంటింటా నుండి ప్రతిరోజు చెత్త సేకరణ చేయాలని సూచించారు రైతు భరోసా కేంద్రాన్ని ఆరోగ్య కేంద్రాన్ని నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని తెలిపారు జగనన్న గృహ నిర్మాణం పథకం క్రింద నిర్మిస్తున్న నూతన ఇళ్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో తెలిపారు పోలిరెడ్డిపాలెం గిరిజన కాలనీ సందర్శించి ఉపాధి హామీ పనులపై గిరిజన తో మాట్లాడటం జరిగింది ఈ కాలనీలో ఉపాధిహామీ పనులు వంద రోజులు పూర్తి చేసిన కుటుంబాలను ఎంపీడీవో అభినందించడం జరిగింది ప్రతి కుటుంబం ఉపాధి హామీ పనులు వందరోజులు పూర్తి చేయాలని తెలిపారు వీరితోపాటు సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు

# గడపగడపకు వైకాపా



కావలి, సూర్య : కావలి రూరల్ మండలంలోని చెంచుగానిపాలెం గ్రామం నందు గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలో ఉన్న ప్రతి గృహానికి వెళ్ళి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల పథకాల గురించి వివరించారు. అలాగే ప్రతి అర్హునికి ఈ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొన్నారు. వైసిపి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు రేసుగుర్రాల వలే వేగంగా పరిగెడుతున్నాయన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



కావలి, సూర్య : కావలి పట్టణంలో స్థానిక మహేంద్ర లేఅవుట్‌లో కాపురం ఉంటున్న ప్రసాద్ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లుగా కావలి ఒన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహేంద్ర లేఅవుట్‌లో ఒక పూరిపాకలో ప్రసాద్ అనే వ్యక్తి తెల్లవారుజామున ఉరివేసుకొన్నట్లు మాకు సమాచారం రావడంతో నేను మా సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్ళడం జరిగిందని అక్కడ ఉరివేసుకొన్న వ్యక్తిని, అక్కడ ఉరివేసుకొన్న నైలాన్ తాడును కూడా పరిశీలించామని అక్కడ వాచ్‌మ్యాన్‌ను వివరాలు అడిగి తెలుసుకొన్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులు ఎందునిమిత్తం ఇలా జరిగింది. దానికి కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని వారు మాట్లాడుతూ అనారోగ్యంతో గత నాలుగు సంవత్సరాలుగా బాధపడుతున్నారని అనేక వైద్యశాలలు, చెన్నై, హైదరాబాద్, వంటి నగరాలలో చూపించుకోవడం జరిగిందని అయితే ఆరోగ్యం కుదట పడలేదని అనారోగ్యంతోనే తాను ఉరివేసుకొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారని సిఐ శ్రీనివాసరావు తెలిపారు. మిగతా విషయాలు పోస్టుమార్టం నిమిత్తం వివరాలు తెలియరావాల్సి ఉందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### అంగన్‌వాడీ కేంద్రంలో కిట్‌లు పంపిణీ చేసిన షేక్ నాయబ్‌రసూల్



కావలి, సూర్య : కావలి పట్టణ 2,3వ వార్డు సచివాలయ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భవతులకు, బాలింతలకు, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం కింద అందచేసారు. అనంతరం నాయబ్ రసూల్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అందులో భాగంగానే అంగన్‌వాడీ బాలింతలకు, గర్భవతులకు సంపూర్ణ పోషణ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా సచివాలయంలో ఉన్న ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేది అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో 2వ వార్డు నాయకులు షేక్ కాలేషావలి, అంగన్‌వాడీ వర్కర్స్, అరుణ, మంజుల, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే రామిరెడ్డి



కావలి, సూర్య : కావలి రూరల్ మండలంలోని కొత్తపల్లి రహదారి ఆదునీకరణ పనులను గురువారం స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకొన్నారు. ఆయన మాట్లాడుతూ జరుగుతున్న రహదారి పనులు నాణ్యతగా ఉండాలని అధికారులకు తెలియచేసారు. స్థానికులతో రహదారి నిర్మాణ పనులపై వివరించడం జరిగింది. 7వ నెంబర్ నుండి 13/4 వరకు రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈరహదారి నిర్మాణానికి రెండు కోట్ల రూపాయిలతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ఈ రహదారికి లింక్ అయిన వైకుంఠపురం పై ఓవర్ బ్రిడ్జికి కూడా టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా తుమ్మలపెంట రహదారి కూడా అభివృద్ధి పనులు జరుగుతాయని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వైకాపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు

## ఎన్‌టిఆర్ అంటే తెలుగు జాతి, తెలుగుజాతి అంటే ఎన్‌టిఆర్ : కండ్లగుంట

కావలి, సూర్య :ఎన్‌టిఆర్ అంటే తెలుగుజాతికి చెక్కుచెదరని అభిమానం ఉందని మాజీ సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ప్రజలకు చేసిన సేవలను చిరస్థాయిగా గుర్తించిపోయేలా చేసారని ఆయన వేసిన బాటలే సంక్షేమ పథకాలు ప్రతిపేదవానికి కూడు, గుడ్డ, గూడు, అనే నినాదంతో ప్రతి ఒక్క పేదవానికి అందించడం జరిగిందని అయితే ఎన్‌టిఆర్ యూనివర్శిటీ పేరును తొలగించడం తెలుగు ప్రజలను బాధపెట్టినట్లు అని తెలిపారు. ఎన్‌టిఆర్ పేరును ఓట్లకోసం వాడుకోవడం కాదు కాని, భక్తి అంటే ఈ భూమి ఉన్నంత వరకు ఎవరు ఎన్ని కుట్రలు చేసినా చిరస్మరణీయుడు ఎన్‌టిఆర్ అని ఆయన తెలిపారు. ఎన్‌టిఆర్ యూనివర్శిటీగా ఉన్న పేరును మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కొత్తవాటికి వైఎస్ఆర్ పేరు పెట్టుకోవచ్చు ఎవరికి అభ్యంతరం ఉండదని ఉన్నపేరు తీసివేయడం మంచి సాంప్రదాయం కాదని తెలిపారు.



# పార్కింగ్ వాహనదారులకు ఆర్‌టిసి డిఎం హెచ్చరిక

కావలి, సూర్య : కావలి పట్టణంలో ద్విచక్రవాహనదారులు కావలి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తూ మరియు ఇతర పనులు చూసుకోవడానికి వారు ద్విచక్రవాహనాలను ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో నోపార్కింగ్ ప్లేస్‌ల్లో ప్రజలకు ఇబ్బందికరంగా ద్విచక్ర వాహనాలు పెడుతున్నారని వారు ఇక మీదట బస్టాండ్‌లో ఉన్న సైకిల్ స్టాండ్‌లోను వారి ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేసుకోవాలని లేకపోతే నిబంధనలకు విరుద్దంగా ద్విచక్ర వాహనాలను నిలిపి అసౌకర్యం కల్పిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని ద్విచక్రవాహనదారులకు ఆర్‌టిసి డిఎం హెచ్చరికలు జారీ చేసారు. ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో అసాంఘీక కార్యకలాపాలకి ఎవరైనా పాల్పడితే క్షమించేది లేదని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రయాణికులకు మేలైన సౌకర్యాలు కల్పించేందుకు ఆర్‌టిసి సిబ్బంది ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణికులకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రయాణికులు, ఉద్యోగస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



# దేగా సత్యంకు నివాళులు అర్పించిన జనసేన



కావలి, సూర్య : సిపిఐ పార్టీ కామ్రేడ్ దేగా సత్యనారాయణ ఉత్తరక్రియలకు జనసేన నాయకులు హాజరయ్యారు. మొదటిగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఒక్క నిమిషం సంతాపాన్ని తెలియచేసారు. అనంతరం సమ్మన వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ పేదబడుగు బలహీన వర్గాలకు నిత్యం పోరాడేవారని పేదల సమస్యలపై వెన్నంటే ఉండి అనేక ఉద్యమాలకు ముందు ఉండి నడిపించిన నాయకుడు కామ్రేడ్ దేగా సత్యం అని ఆయన సేవలను కొనియాడారు. అంతేకాకుండా ఆయనలేని లోటును ఎవరు తీర్చలేరని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పబ్బాసాయి, మన్నేపల్లి రుషికేష్, గుడిపల్లి వెంకయ్య, నాగార్జున, రజని కుమార్, ఆలా శ్రీనాద్, చంటి, నవీన్, మధుసూదన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన నిధులు - ఆగిన పనులు

## గూడులేని గిరిజనులు





ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇక హుళక్కేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. బిల్లులు చెల్లించనందున పనులు నిలిచిపోయి పలువురు లబ్ధిదారులు గుడిసెవాసాలకే పరిమితమైన పరిస్థితి మండలంలోని అశ్వనీపురంలో ఏళ్ళతరబడి దర్శనమిస్తున్నాయి.గత ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239గృహాలు పూర్తికాగా 3815గృహాలు వివిధ దశల్లో ఉండేవి. 9242మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిధ కారణాలతో మూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150గృహాల నిర్మాణాలు నిలిచిపోగా దాదాపు 50లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజనకాలనీలో 14ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కన్పిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించుకోలేకున్నామని వారు చెబుతుంటారు. గతంలో గృహాల నిర్మాణాలు పూర్తిచేసిన పలువురికి తుదిబిల్లు కూడా రాలేదని చెబుతున్నారు. నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో దాదాపు 3కోట్ల రూపాయల బకాయిలున్నాయని అప్పట్లో అధికారులు తెలిపారు. నేటి అధికారులను ఆ బకాయిల గురించి అడుగగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ఏళ్ళు గడిచిపోతున్నా ఆ బకాయిల గురించి ఎవరూ పట్టించుకోనందున ఇక హుళక్కే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఆత్మకూరు సీఐ వేణుగోపాల్ రెడ్డి బదిలీ



ఆత్మకూరు, మేజర్ న్యూస్ : ఆత్మక్కురు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వేణుగోపాల్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆమేరకు ఉన్నతాధికారులనుండి ఉత్తర్వులు అందడంతో ఆయన గురువారమే రిలీవ్ అయ్యారు. గత 15 నెలలుగా ఆత్మకూరు సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జీ వేణుగోపాల్ రెడ్డి బాపట్లకు రూరల్ సర్కిల్ కు బదిలీ అయ్యారు. 15 నెలలు కాలంలో ఆత్మకూరు సర్కిల్ పరిధిలో అనేక కేసులను విజయవంతంగా పరిష్కరించారు. గతంలో ఆత్మకూరు ఎస్సైగాను, ఇప్పుడు సిఐ గా మంచి పేరు తెచ్చుకున్నారు.ఆయన అత్యంత చురుగ్గా విధులు సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాధాలా సమయంలో మానవతా దృక్పధం తో సేవలందించేవారు. ఆయన సమర్ధతను గుర్తించిన ఉన్నతాధికారులు ఆయనను రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ సి ఐ గా ఎంపిక చేసి అవార్ధులను బహూకరించారు. ఆయన అటు ఉన్నతాధికారుల్లో,ఇటు ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు పొందారు. ఆత్మకూరు నుండి ఆయన బాపట్ల రూరల్ సర్కిల్ కు బదిలీ కావడంతో ఆయన గురువారం రిలీవ్ అయ్యారు.

# ఎన్టీయార్ పేరుతొలగింపుకు వ్యతిరేకంగా ఆత్మకూరులో తీవ్రనిరసన









## ఎన్టీయార్ చిత్రపటానికి పాలాభిషేకం

## అసెంబ్లీతీర్మానాల కాపీలదగ్ధం

## అడ్డుకునేందుకు పోలీసులవిఫలయత్నం

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: విజయవాడలోని వైద్యవిశ్వవిద్యాలయంకు ఎన్టీయార్ పేరునుతొలగించి వైఎస్ఆర్ పేరును చేర్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా గురువారం ఆత్మకూరులో టిడిపి నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక మున్సిపల్ బస్టాండులోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నందమూరి తారకరామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విశ్వవిద్యాలయానికి ఎన్టీయార్ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానాల ప్రతులను వారంతా దగ్ధం చేశారు. అనంతరం అక్కడనుండి ర్యాలీగా బయలుదేరగా పోలీసులు వారిని అడ్డుకునేందుకు తీవ్రంగా యత్నించినా వారంతా వారిని విదిలించుకుంటూ ర్యాలీని బివిఎస్ఆర్‌సెంటర్ వరకు సాగించారు. అక్కడ మానవహారం ఏర్పాటుచేయబోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున వారు నినాదాలు చేశారు. పోలీసులకు వ్యతిరేకంగా కూడా వారు నినాదాలు చేశారు. ఎన్టీయార్ పేరుతొలగింపు నిర్ణయాన్ని వాపసుతీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.డాక్టర్ఎన్టీయార్ హెల్త్‌యూనివర్శిటిని డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్‌యూనివర్శిటిగా పేరుమార్చడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకంచారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, ఆత్మకూరు పట్టణ,మండల, ఏఎస్‌పేట మండల, మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, అబ్బూరు రమేష్‌నాయుడు, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, జిల్లా తెలుగుయువత నాయకులు జడపల్లి దయాకర్‌గౌడ్, మొగల్‌యస్ధాని, ఆత్మకూరు మండల టిడిపి ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, చేజర్ల మండల టిడిపి నాయకులు రావి లక్ష్మినరసారెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులునాయుడు, మాజీ కౌన్సిలర్ గొరిపర్తి నాగభూషణమ్మ,టిడిపి నాయకులు జూగుంట చినకొండయ్య, తోడేటి వెంకటయ్య, తోడేటి పెంచలయ్య, షేక్ రబ్బాని, కొండా ఓంకార్,కోటేశ్వరి,చెరుకూరు శ్రీనివాసులునాయుడు,గోరీషబ్బీర్ , పి.రమణయ్య, ప్రతాప్‌రెడ్డి, గొర్లరవి, పయ్యావుల మారుతీనాయుడు, పాలేటి శేషారెడ్డి, వడ్లమూడి వజ్రమ్మ, ఫేక్ కలామ్, తక్కెళ్ళపాటి నరేష్, మెంటా హజరత్‌బాబు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గన్నారు.

## సీజనల్‌వ్యాధులపట్ల అప్రమత్తంగా

## ఉండాలి -డాక్టర్ రాకేష్

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని బైపాస్‌రోడ్డుమార్గంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో గురువారం మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.రాకేష్ విద్యార్థులకు వైద్యపరిక్షలు నిర్వహించారు. విద్యార్థులందరికీ పరిక్షలు చేసి మందులు కూడా అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ సీజనల్‌గా సంక్రమించే మలేరియా, డెంగ్యు, చికెన్‌గున్యా,ఫైలేరియా తదితరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం వ్యాధుల లక్షణాలు కన్పిస్తే వెంటనే తమను సంప్రతించి వైద్యపరిక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స పొందాలని ఆయన సూచించారు. అందరూ చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఆరోగ్యం పట్ల తగిన అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో



హెల్త్‌సూపర్ సిద్ధం సుధాకర్, హాస్టల్‌వెల్ఫేర్ ఆఫీసర్ తోటచంద్రశేఖర్‌రరావు, ఏఎన్ఎం సుభహానిబేగమ్, ఆశా కార్యకర్త డి.విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు ను పొందాలి డాక్టర్ చంద్రశేఖర్



తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం లో భాగంగా ఆయుష్మాన్ భారత్ పక్వార దినోత్సవాలను పరిష్కరించుకుంటూ , ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నాయుడుపేట లోని ట్రినిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గుర్రం శెట్టి జూనియర్ కళాశాలలో హెల్త్ క్యాంపు మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మిత్రాలు ఆయుష్మాన్ భారత్ యొక్క విశిష్టతని, ఉపయోగాలను స్కూల్ లోని విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు వివరించారు. దేశంలో ఎక్కడైనా ఆయుష్మాన్ భారత్ అనుసంధాన హాస్పిటల్లో ఉచితంగా వైద్య పొందవచ్చునని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్వ హెల్త్ కార్డు ను తమ పరిధిలో ఉన్న సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు కూడా ఆయుష్మాన్ భారత్వ హెల్త్ కార్డు గురించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించవలసిందిగా సూచించారు. ఈ ప్రోగ్రాంలో ఆరోగ్య మిత్రాలు సుమన్, లావణ్య , శ్రీదేవి మరియు హాస్పిటల్ స్టాప్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పీసీ అండ్ పిఎన్ డీటీ యాక్ట్ పై వర్క్ షాప్




నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో పీసీ అండ్ పిఎన్ డీటీ యాక్ట్ పై వివిధ లైన్ డిపార్ట్ మెంట్ ల అధికారులతో గురువారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ ఆడపిల్లల రేషియో చాలా తక్కువగా ఉందని. కాబట్టి ప్రతిఒక్కరూ ఆడపిల్లలను కాపాడాలని కోరారు. డెమో శ్రీనివాసరావు మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఆడ,మగ , అని చెప్పరాదని, అలా చెప్పే స్కానింగ్ సెంటర్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. “ బేటి బచావో – భేటీ పడావో “ అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కలిగించాలని కోరారు. పాఠశాల స్థాయి లో నుంచే విద్యార్థుందరికీ లింగ సమానత్వం పై అవగాహన కలిగించాలన్నారు. అలాగే “ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం” అంశం పై అవగాహన కలిగించాలని కోరారు. ఈ వర్క్ షాప్ నందు డాక్టర్ దయాకర్ , పలీగల్ అడ్వైజర్ రూపా , దిశా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ రామారావు, ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అధికారుల దాడులు





నెల్లూరు ( కలెక్టరేట్ ) మేజర్ న్యూస్రవాణా శాఖ ఉప కమిషనర్ బి. చందర్ ఆదేశాల మేర రవాణా శాఖ అధికారులు నెల్లూరు నగరంలో గాంధీ బొమ్మ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ లో గురువారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించారు.ముఖ్యంగా సిటీ బస్సులు ఆగవలసిన ప్రదేశంలో ఆగకుండా అనధికార పార్కింగ్ లో ప్రయాణికుల కోసం ఆపుతుండడంతో అటువంటి 30 వాహనాలపై ఎలక్ట్రానిక్ వాహన తనిఖీ రసీదు (ఈ వీసీఆర్) నమోదు చేసారు.. అలాగే సెల్ఫోన్ డ్రైవింగ్ , రాంగ్ డైరెక్షన్, సీట్ బెల్ట్ తదితర ట్రాఫిక్ నియమ నిబంధన ఉల్లంఘనలను గుర్తించి కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో మోటర్ వాహనాల తనిఖీ అధికారులు కొర్రపాటి మురళీమోహన్, బాలమురళీకృష్ణ మరియు సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారులు వీర పూర్ణచంద్రరావు, స్వప్నిల్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



## శోభాయాత్ర ఆహ్వానము

నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 22.నెల్లూరు నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నకు దేశ విదేశ నలుమూలల ఉన్న అష్టాదశ శక్తిపీఠాల నుండి వచ్చిన అమ్మవార్ల చీర, కుంకుమ, అక్షింతలు, నెయ్యి, అభిషేక జలము మొదలగు పవిత్ర సామాగ్రిని,పసుపునీరు చల్లుతూ, టీటీడీ వాద్య, నాట్య, కోలాటాల, కళాకారుల ప్రదర్శనల నడుమ, మూడు పల్లకీలలో, 1. అది శంకరాచార్యులు, 2. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు, 3. అష్టాదశ శక్తి పీఠముల నుండి వచ్చిన పవిత్ర సామాగ్రి, అమ్మవారి నామస్మరణలతో స్వరనీరాజనం పలుకుతూ,23వ తేదీ, శుక్రవారం, ఉదయం 8 గంటలకి %ుణ% కల్యాణ మండపం నుండి శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారి దేవస్థానం వరకు జరుగు శోభాయాత్రలో కుటుంబ సమేతముగా పాల్గొనగలరని మిమ్మలను ప్రత్యేకముగా ఆహ్వానిస్తున్నాం.

# ఎన్టీఆర్ గురించి మాట్లాడే హక్కు మీకు లేదు...



చంద్రబాబు నాయుడికి ఎందుకు మీరు చమ్మచక్కలు కొడుతున్నారు....

అదే జగన్మోహన్ రెడ్డి గారు మీ తాత గారి పేరు అయినా ఎన్టీఆర్ జిల్లాగా పెడితే ఆరోజు మాట్లాడినటువంటి మీరు ఈరోజు మాట్లాడే హక్కు మీకు ఎక్కడుంది....

టీడీపీ నేతలపై అనిల్ ఫైర్

అన్న క్యాంటీన్ అంటే ఎవరు చంద్రన్న.. పప్పన్న..?

అన్నా క్యాంటీన్లకు ఎన్టీఆర్ గారి పేరు పెట్టకుండా అవమానించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు...

### నందమూరి కుటుంబం నుంచి టిడిపి పార్టీని నారావారి కుటుంబంగా మార్చుకున్నప్పుడు ఈ మనవళ్లు ఎక్కడ దాక్కున్నారు....

**నెల్లూరు ,మేజర్ న్యూస్**మీ తాతని ( ఎన్టీఆర్ నీ) వెన్నుపోటు పొడిచిన వ్యక్తి

అసలు మీకు ఎన్టీ రామారావు గురించి మాట్లాడే హక్కు టీడీపీ నేతలకు లేదని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదలందరికి కార్పొరేట్ వైద్యం అందాలన్న ఆలోచన చేసిన దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు ఉంటే బాగుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంచి ఆలోచన చేశారన్నారు. దీనిని టీడీపీ ఇంత రాద్ధాంతం చేయడం సిగ్గుచేటన్నారు.

**సిద్దేశ్వర, వేణుగోపాల స్వామి ముఖద్వారంనిర్మాణ పనులు ప్రారంభం.**

**ప్రత్యామ్నాయ మార్గంలో కృష్ణపట్నం వాహనాలు మళ్లింపు.**

**మూడు నెలలపాటు జరగనున్న పనులు.**



ముత్తుకూరు సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్) కృష్ణపట్నం గ్రామంలోని ప్రాచీన కాలంనాటి ఆలయాలైన కామాక్షి దేవి సమేత మనమ సిద్దేశ్వర స్వామి, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయాలకు సంబంధించిన గోపాలపురం వద్ద నిర్మించ తలపెట్టిన ముఖద్వారం నిర్మాణ పనులు గురువారం ప్రారంభం కావడం జరిగింది. ఈ నేపథ్యంలో కృష్ణపట్నం నుంచి వచ్చే వాహనాలు ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లే విధంగా అధికారులు, కృష్ణపట్నం పంచాయతీ పాలకవర్గం అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో గోపాలపురం దళితవాడ ప్రాంతం నుంచి వాహనాలు ముత్తుకూరుకు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. గోపాలపురం సెంటర్ వద్ద వాహనాల మళ్లింపు విషయంపై ఫ్లెక్సీ ద్వారా విషయాన్నీ తెలియపరిచారు. గ్రామంలో ఆటో ద్వారా మైక్ సెట్ లో విషయాన్ని చెప్పడం జరిగింది. మూడు నెల పాటు ముఖద్వారం నిర్మాణ పనులు జరుగుతాయని అప్పటివరకు ప్రజలు సహకారం అందించాలని ప్రభుత్వ శాఖల అధికారులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వాహనాల వెళ్లే మార్గంలో రోడ్డు మరమ్మతు పనులు చేశారు. ముఖద్వారం నిర్మాణ పనుల్లో తవ్వుతున్న మట్టిని గుంతలకు పరిచినారు. వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది.

**ఆధార్ బయోమెట్రిక్ లాక్ చేస్తే భద్రమే.**

**స్థానిక ఎస్సై శివ కృష్ణారెడ్డి.**

ముత్తుకూరు సెప్టెంబర్ 21( మేజర్ న్యూస్) వివిధ బ్యాంకుల్లో బ్యాంకు ఖాతా కలిగి ఉన్న వారందరూ ఆధార్ బయోమెట్రిక్ ను తక్షణమే లాక్ చేసుకోవాలని ముత్తుకూరు ఎస్సై శివ కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఆధార్ బయోమెట్రిక్ ఉపయోగించి బ్యాంక్ ఖాతాల్లో ఉన్నటువంటి నగదు స్వాహా చేస్తున్నారని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఆయన ఈ విధంగా సలహా ఇచ్చారు. ఆధార్ బయోమెట్రిక్ లాక్ చేయడం వల్ల సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బును డ్రా చేయడం కుదిరే ప్రసక్తే లేదని ఎస్ఐ తెలిపారు. ఆన్ లైన్ లో ఆధార్ బయోమెట్రిక్ లాక్ చేసుకోవాలని ఎస్ఐ పేర్కొన్నారు.



**నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ కామాటివీధి, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం 27వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే స్థానిక సమస్యల గురించి అడిగి తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ ఆచారి, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.**

# రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి కార్మికులకు న్యాయం చేయాలి




**కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక డిమాండ్.**

ముత్తుకూరు సెప్టెంబర్ 21( మేజర్ న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రానికి వస్తున్న సందర్భంలో ప్రైవేటీకరణ ప్రతిపాదన వ్యతిరేక పోరాటం చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదికకు న్యాయం చేయాలని కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రాజెక్టు గేటు వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ వస్తున్న సందర్భంగా ఉద్యమాన్ని అనిచివేస్తే సహించే ప్రసక్తే లేదని కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక తెలిపింది. ఏపీ జెన్కో అధికారులు ప్రభుత్వ అధికారులు ఆ ఆలోచన చేస్తుంటే విరమించుకోవాలని ఐక్యవేదిక నాయకులు కోరారు. ముఖ్యమంత్రి పై తమకు గౌరవం ఉందని న్యాయం చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉందని ఐక్యవేదిక నాయకులు కోరారు. మూడో యూనిట్ విద్యుత్ ఉత్పత్తి ప్రారంభోత్సవం చేస్తున్న నేపథ్యంలో స్పష్టమైన ప్రకటన చేయాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఉద్యమాన్ని నీరు కారిస్తే మరింత ఎక్కువవుతుందని ఐక్యత నాయకులు అన్నారు. ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రంతో ఎంతో బంధం ముడిపడి ఉందని ఆ బంధాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు రవి, రవీంద్ర ,నాగరాజు, సుధాకర్ ,అనిల్, మోహన్ రావు, పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుతో వైఎస్సార్ ఆత్మ శాంతించదు

**తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దార్ల రాజేంద్ర**

తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్చి సీఎం జగన్మోహన్ రెడ్డి వివాదానికి తెరలేపారువర్సిటీ పేరులో డాక్టర్ ఎన్టీఆర్ పేరు తీసేసి వైఎస్సార్ పేరు గా మార్చాలనుకోవడం దురదృష్టకర పరిణామం1986లో ఎన్టీఆర్ సీఎంగా ఏపీ యునివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఏర్పాటు చేశారు1998లో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో ఆ వర్సిటీకి వ్యవస్థాపకుడైన ఎన్టీఆర్ పేరు పెట్టారు జగన్ రెడ్డి తండ్రి వైఎస్సార్ సీఎంగా ఉన్న సమయంలో యూనివర్సిటీకి ఎన్టీఆర్ కి ముందు డాక్టర్ చేర్చి ఆ మహానుభావుడి గౌరవాన్ని పెంచారుఈ రోజు ఎన్టీఆర్ పేరు తీసేసి వైఎస్సార్ పేరు పెట్టాలనుకోవడం జగన్ రెడ్డికి తగదుఒక మంచి కార్యంలో చెడు చేసి ఆయన పేరు పెడితే వైఎస్సార్ ఆత్మకు శాంతి కలగదని గుర్తుంచుకోండిఈ లెక్కన ఏ ప్రభుత్వం వస్తే వారికి నచ్చిన పేర్లు పెట్టుకుంటూ పోతే జాతీయ స్థాయిలో పథకాలకు గాంధీ, నెహ్రూ,అంబేద్కర్, జగజీవన్ రావు ,ఇందిరాగాంధీ, వాజ్ పాయ్ తదితరుల పేర్లు ఉండవు..కానీ అక్కడే అలాంటి ప్రయత్నం జరగలేదుకోట్లాది తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన ఎన్టీఆర్ కి అవమానం జరిగితే ఎవరూ చూస్తూ ఊరుకోరు..జగన్ రెడ్డి తగు మూల్యం చెల్లించుకోక తప్పదు



# ఆక్సిజన్ ప్లాంటు దాత సోనూసూద్‌ను మరిచిన ఆత్మకూరు హాస్పిటల్



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: చిన్నపాటి విరాళం ఇచ్చినా వారిపేర్లను పెద్దగా రాయబడుతున్న ఈరోజుల్లో దాదాపు ఒకకోటి రూపాయల విలువగల ఆక్సిజన్ ప్లాంటును విరాళంగా సమకూర్చిన ప్రముఖ సినీనటులు, నిర్మాత సోనూసూద్ పేరును మాత్రం ఆత్మకూరు హాస్పిటల్‌వారు మరిచారు. గత కరోనా హయాంలో ఆక్సిన్ లభించక ప్రజలు నానా అవస్థలు పడిన విషయం, అప్పట్లో ఆక్సిజన్ కొరత తీవ్రంగా ఉన్న విషయం తెల్సిందే. కాగా సోనూసూద్ తమ ట్రస్ట్ ద్వారా నెల్లూరు జిల్లాకు రెండు ఆక్సిజన్‌ప్లాంట్లను విరాళంగా సమకూర్చారు. అప్పట్లో ఆత్మకూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్న దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబుల ప్రత్యేక చొరవ, కృషితో ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు ఒక ప్లాంటును, నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలకు ఒక ప్లాంటును కేటాయించారు. 2021జులైలో ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వవైద్యశాలలో సోనూసూద్ సమకూర్చిన ప్లాంటును ఏర్పాటుచేశారు. అక్కడనుండి వచ్చిన పరికరాలను ఒకషెడ్ ఏర్పాటుచేసి అందులో అమర్చారు. అప్పటినుండి ప్లాంటు ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తిచేస్తూ రోగులకు అందిస్తున్నారు. కాగా ప్రభుత్వం మరో ఆక్సిజన్‌ప్లాంటును కూడా ఆత్మకూరు హాస్పిటల్‌కు మంజూరుచేయగా ఆ పరికరాలను కూడా ఒక షెడ్ ఏర్పాటుచేసి అందులో అమర్చారు. అయితే ప్రభుత్వం మంజూరుచేసిన ప్లాంటుషెడ్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫోటోను ఏర్పాటుచేశారు. కానీ సోనూసూద్ సమకూర్చిన ప్లాంటు షెడ్‌కు మాత్రం ఆయన పేరుకానీ, ఫోటోకానీ ఏర్పాటుచేయలేదు. లోపలి పరికరాలపై మాత్రం సోనూసూద్ ట్రస్ట్ పేరు రామబడి ఉంది. కానీ ఇక్కడి హాస్పిటల్ వారు మాత్రం షెడ్‌వెలుపల దాత సోనూసూద్ ఫోటో ఏర్పాటుచేయడం కానీ, ఆ ట్రస్ట్‌పేరును రాయించడం కానీ జరగలేదు. చిన్నపాటి విరాళం ఇచ్చినా ఆదాతల పేర్లను తాటికాయంత అక్షరాలతో లిఖించబడుతున్న ఈరోజుల్లో దాదాపు కోటి రూపాయల విలువగల, ప్రజలకు ప్రాణవాయువు అందించే ప్రాధాన్యతకలిగిన ప్లాంటుపై దాత పేరురాయకపోవడం గమనార్హం. హాస్పిటల్‌లో ఈరెండు ప్లాంట్లను చూసిన కొందరు దాతపేరులేకపోవడాన్ని గురించి చర్చించుకుంటూ పలు వ్యాఖ్యలు చేయడం "మేజర్‌న్యూస్" చెవినబడింది. మరి ఉన్నతాధికారులైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

## నేడు ఎమ్మెల్యే ఊటుకూరు రాక



వింజమూరు మేజర్ న్యూస్వింజమూరు , మండలం పరిధిలోని ఊటుకూరు పంచాయతీలో ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వస్తున్నట్లు వింజమూరు మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ఎంపీటీసీలు జడ్పిటిసి సభ్యులు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన సూచించారు

## దగదర్తి సచివాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ



మేజర్ సూర్య న్యూస్.. దగదర్తి సచివాలయాన్ని గురువారం కావలి ఆర్డిఓ శీనానాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందిని ఉద్దేశించి ఆర్డిఓ మాట్లాడుతూ సచివాలయంకు విచ్చేసి వారిపట్ల సత్ప్రర్తనగా మెలిగి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ఇన్చార్జ్ తహశీల్దార్ లక్ష్మి నారాయణ, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ.



బోగోలు మేజర్ న్యూస్ సూర్య:-(సెప్టెంబర్ 23) బోగోలు మండలం పాత బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాఠశాల విద్యార్థులకు 10,000 రూపాయల విలువ గల ఆట వస్తువులను పంపిణీ చేశారు. అదే గ్రామానికి చెందిన పాలకుర్తి రామకృష్ణ అనే వ్యక్తి 3,000 రూపాయల విలువ గల ఆట వస్తువులను అందించారు. ఈ సందర్భంగా రామశక్తి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ఎందుకు రాజేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్లలకు కుట్లు, అల్లికలు, నేర్పించుటకు ఉపాధ్యాయురాలిని గురువారం నాడు విద్యార్థులకు పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరస్వతి నమస్తుభ్యం మండల కమిటీ చైర్మన్ మద్దులూరి ప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గంగాధర్ రావు, పాఠశాల అధ్యాపకులు, విద్య కమిటీ చైర్మన్ రావి సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ గారు న్యాయం చేయండి



కోట మేజర్ న్యూస్ ఎస్పీ గారు న్యాయం చేయండి అంటూ కోట పట్టణంలోని ఎన్ సి ఆర్ స్ట్రీట్ లో కాపురం ఉంటున్న ఆడుసుమల్లి విజయ. తదితరులు కోట ఎస్పై తీరును నిరసిస్తూ ఫ్ల కార్డులు చేతపట్టి రోడ్డుకిక్కారు. వివరాల్లోకెళితే తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం,కోట పట్టణం లో గల ఎన్సీఆర్ వీధి లో నివాసం ఉంటున్న అడుసుపల్లి విజయ అద్దె గృహంలో నివసిస్తున్నారు. ఇంటి యజమాని కి, విజయకు గతంలో ఇంటి వ్యవహారమై గొడవ లు జరిగాయి. ఈ వ్యవహారంపైపోలీసుల వద్దకు వెళ్లి న్యాయం చేయమంటే కంప్లైంట్ తీసుకోకుండా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకొన్నారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయం పై తన భర్త మహా లక్ష్మయ్య ని కొట్టి, భూతులు తిట్టి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారన్నారు.ఎస్ ఐ మమ్మల్ని బెదిరించి మేము ఇచ్చిన రిపోర్ట్ తీసుకోకుండా వాళ్ళ కు నచ్చినట్లు రిపోర్ట్ రాసుకుని సంతకం తీసుకున్నారని వాపోయారు . ఈ వ్యవహారంపై సెప్టెంబర్ 8తేదీన జిల్లా ఎస్ పి కి రిపోర్ట్ చేశామన్నారు . ఎస్ పి వాకాడు సి ఐ దగ్గరకు వెళ్ళమని చెప్పగా 9వ తేదీ సి ఐ గ దగ్గరకు వెళ్ళామని పేర్కొన్నారు.న్యాయం చేస్తామని మా దగ్గర రిపోర్ట్ తీసుకున్నారన్నారు,కానీ మాకు న్యాయం చేయలేదన్నారు. నేడు మా మీద తప్పుడు ఎఫ్ ఐ ఆర్ కట్టి మమ్మల్ని వేదిస్తున్నారని విలపించారు. మా ప్రత్యర్థులు మీద కట్టిన ఎఫ్ ఐ ఆర్ కాఫీ కూడా ఇవ్వలేదు,మాకు న్యాయం చేయాలని ఎస్ పి ని కోరుతున్నామన్నారు.న్యాయం జరిగే వరకు ఇంట్లో నే నిరసన తెలియజేస్తామని, మానవ హక్కుల పోరం కూడా ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో రవణమ్మ, రత్నమ్మ, సుశీలమ్మ, వానమ్మ,, సుబ్బమ్మ, ప్రశాంతి, శుభ రత్నమ్మ, యశోదమ్మ, రాజమ్మ కోటమ్మ, ప్రసన్న, సుజాతమ్మ, విజయ, మహా లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి రావాలని నేదురు మల్లి కి ఆహ్వానం

వాకాడు మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 22 వాకాడు మండలం దుగ్గరాజపట్నం పంచాయతీ కొండూరు పాలెం లో వెలసిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవానికి రావాలని కొండూరు పాలెం గ్రామానికి చెందిన మత్స్యకారులు దేవాలయం ధర్మకర్త సన్నారెడ్డి చంద్రబోస్ రెడ్డి గురువారం ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వాకాడులోని వారి నివాసంలో కలిసి కొండూరు పాలెం లో జరుగు శ్రీశ్రీ శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి షష్టిమ వార్షిక కళ్యాణోత్సవనికి ముఖ్యఅతిథిగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు, అనంతరం





## ప్రేమించి మోసగించాడని ప్రేమికుడి ఇంటిముందు యువతి దీక్ష...



చేజర్ల (పొదలకూరు) మేజర్ న్యూస్ నువ్వంటే నాకిష్టం..నీవే నా సర్వస్వం.. నీవు లేక నేను లేను.. అంటూ నమ్మించాడు.. పెళ్లి చేసుకుంటానని బాస చేశాడు.. అయితే పెళ్లి చేసుకోమని ఆ యువతి కోరడంతో పెళ్లికి నిరాకరించాడు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన ఆ యువతి యువకుడి ఇంటిముందు నిరసన దీక్ష చేపట్టిన ఉదంతం పొదలకూరు మండలం ఆల్తుర్తి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధితురాలు మాధవి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చేజర్ల మండలం ఏటూరుకు చెందిన మాధవి, ఆల్తుర్తి గ్రామానికి చెందిన హరి నారాయణ గత ఏడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు.మాధవిని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ నేపథ్యంలో సుమారు లక్ష రూపాయల వరకు యువకుడు మాధవి వద్ద నుంచి తీసుకొని తన ఇంట్లోకి ఫర్నిచర్ కొనుగోలు చేశాడు. అయితే గత కొద్ది రోజులుగా ఇంట్లో వాళ్ళు కులాంతర వివాహం వద్దంటున్నారని ముఖం చాటేసాడు. ఈ నేపథ్యంలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సహకారంతో మాధవి యువకుడి ఇంటిముందు దీక్ష చేపట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దిశ ప్రొటెక్షన్ ఫౌండేషన్ సహకారంతో తాను దీక్షకు చేపట్టిన సంగతి తెలుసుకున్న యువకుడు పరారై వెళ్ళిపోయాడని, యువకుడు తల్లిదండ్రులు కూడా ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారని పేర్కొంది. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి నిడిగుంట అరుణ మాట్లాడుతూ యువకుడి, యువతిల అభిప్రాయాలు తెలుసుకొని, యువతికి న్యాయం చేసేందుకు వచ్చామని తెలిపారు. అయితే యువకుడు తల్లిదండ్రులు కులాంతర వివాహం చేసుకునేది లేదని స్పష్టంగా చెప్పారని తెలిపారు. ఒక దళిత మహిళకు అన్యాయం జరగడం తీరని బాధ కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులతో పాటు ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## సీఫుడ్ , స్పైసెస్ , కమోడిటీ టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభించిన టీయూవీ ఎస్ యుడి



**నెల్లూరు మేజర్ న్యూస్** ప్రముఖ సర్టిఫికేషన్ , టెస్టింగ్ , ఆడిటింగ్ , ఇన్ స్పెక్షన్ , శిక్షణ కంపెనీ అయిన టీయూవీ ఎస్ యుడీ దక్షిణాసియా .. జర్మనీలోని టీయూవీ ఎస్ యుడీ గ్రూపువారి పూర్తి సంస్థ. ఈ సంస్థ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో తన మెరుగైన , అత్యాధునిక సీఫుడ్ , సుగంధ ద్రవ్యాలు , సరుకుల టెస్టింగ్ ల్యాబ్ ను ప్రారంభించింది . ఏడేళ్లుగా దేశీయ , ఎగుమతి మార్కెట్ల టెస్టింగ్ , ఇన్ స్పెక్షన్ అవసరాలను తీర్చేందుకు విశాఖలో ఇప్పటికే సీఫుడ్ టెస్టింగ్ ల్యాబొరేటరీ ఈ కంపెనీకి ఉంది . కొత్త ల్యాబ్ ప్రారంభోత్సవంలో దక్షిణాసియా , మధ్య ప్రాచ్యం , ఆఫ్రికా ప్రాంతాల టీయూవీ ఎస్ యూడీ సీఈవో నిరంజన్ నాథ్ కర్ణి , టీయూవీ ఎస్ యూడీ ద క్షిణాసియా ప్రొడక్ట్ సర్వీస్ డివిజన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎజిలన్ నీలన్ తో పాటు దక్షిణాసియా లీడర్ షిప్ బృందంలోని ఇతర సభ్యులు పాల్గొన్నారు . విశాఖపట్నంలో ఓ కొత్త ప్రదేశంలో మరింత మెరుగుపరిచిన సామర్థ్యాలతో కూడిన ప్రయోగశాలను ప్రారంభించడానికి తన బృందంతో కలిసి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రారంభోత్సవంలో నిరంజ న్ నాద్ కర్ణి అన్నారు . " కొన్ని సంవత్సరాలుగా , నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఆహార అవసరాలను తీర్చడానికి మౌలిక సదుపాయాలు , స్థానిక నైపుణ్యాన్ని నిర్మించడంలో ఒక కంపెనీగా మేము నిరంతరం పెట్టుబడి పెట్టాము . ముప్పును తగ్గించడం , నాణ్యత మరియు భద్రత మెరుగుదల , వాల్యూ చైన్ అంతటా సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సుస్థిరమైన ఎదుగుదల , పురోగతిని కొనసాగించాల ని మేం ఎదురు చూస్తున్నాం " అని చెప్పారు .

# మద్యం దుకాణాల్లో ఇంటి దొంగలు



**- ఖరీదైన మద్యం కల్తీ**

**- సిబ్బంది కుమ్మక్కు!**

**- సూపర్‌వైజర్ల ఇష్టారాజ్యం**

**- చర్యలు తీసుకుంటాం: సిఐ**

గూడూరు, మేజర్‌న్యూస్ మందుబాబులకు నాణ్యమైన మద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మద్యం దుకాణాలను నిర్వహిస్తుంటే ఇంటి దొంగలే కన్నం వేస్తున్న దారుణంపై మందు ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇష్టారజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు మద్యం దుకాణాలను ఆగడాలను అరికట్టేందుకు మద్యం విక్రయాలను ప్రభుత్వమే చేపట్టింది. మద్యం దుకాణాలను ప్రభుత్వం నిర్వహిస్తూ అందులో కాంట్రాక్టు పద్దతిలో సిబ్బందిని నియమించి ఎక్సైజ్ శాఖ ఆద్వర్యంలో పర్యవేక్షిస్తుంది. గూడూరు డివిజన్‌లోని ప్రభుత్వ మద్యం దుకాణాలకు ఓజిలి మండలం పరిధిలో 16వ నంబరు జాతీయ రహదారి పక్కన గోడౌన్ నిర్వహిస్తూ అక్కడ మద్యం నిల్వ ఉంచి దుకాణాలకు సరఫరా చేస్తుంది. గోడౌన్ నుంచి మద్యం దుకాణాలకు సరఫరా అయిన తర్వాత గోడౌన్ పర్యవేక్షణ చేస్తున్న ఎక్సైజ్ అదికారులతోపాటు ప్రత్యేక విభాగం సెబ్ ( స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో) కూడ దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వ మద్యం దుకాణాల్లోని సిబ్బందితో ఎక్సైజ్ సిబ్బంది కుమ్మక్కై మద్యం కల్తీకి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రైవేటు మద్యం దుకాణాలు నిర్వహణ సమయంలో సిబ్బందికి, అధికారులకు మామూళ్లతోపాటు సకలం జరిగి పోతుండేవి. ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించడం ప్రారంభమైన తర్వాత వీరికి అడ్డుకట్టపడినట్లు చెప్పవచ్చు. గోడౌన్ పరిధిలో దాదాపు 86 మద్యం దుకాణాలు ప్రభుత్వం నిర్వహిస్తోంది. గూడూరు పట్టణంలోని పలు దుకాణాల్లో ఖరీదైన మద్యం కల్తీ అవుతున్నట్లు తెల్సింది. ఎక్సైజ్ అధికారుల దృష్టికి కూడ ఈ సమాచారం వెళ్లడంతో ఇటీవల సిబ్బందిని తీవ్రంగా హెచ్చిరించినట్లు సమాచారం. కల్తీకి పాల్పడినట్లు రూఢీ అయితే అందులో పనిచేస్తున్న సిబ్బందితోపాటు, ఎక్సైజ్ శాఖ సిబ్బందిపైనా చర్యలుంటాయని పేర్కొన్నట్లు తెల్సింది. అయితే అక్రమాలకు అలవాటు పడిన ఎక్సైజ్ సిబ్బంది దుకాణాల సిబ్బందితో కల్సి యధా విధిగా కల్తీకి పాల్పడుతూనే ఉన్నట్లు తెలుస్తోంది. కరీదైన మద్యం సీసాల మూతలు తీసి మద్యం తీసుకుని తిరగి అందులో నీటిని నింపి యధావిధిగా మూత(కార్క్)లు బిగించి విక్రయాలు చేస్తున్నారు. ఎక్సైజ్ సిబ్బంది దుకాణాల సూపర్ వైజర్లతో కుమ్మక్కై వ్యవహారం నడుస్తుండడంతో ఎక్సైజ్ సిబ్బంది లేని సమయంలోనూ సూపర్‌వైజర్లు తమ చేతివాటం ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున కల్తీకి పాల్పడుతున్నట్లు తెల్సింది. రాత్రి సమయాల్లో దుకాణాలు మూయడానికి ముందు ఈ తంతు ఎక్కువగా సాగుతుందని తెలిసింది. దుకాణాల్లో సిసి కెమెరాలుసూపర్‌వైజర్లలో ఒకరు అందరికీ తానే అన్నట్లు ఎక్సైజ్ సిబ్బంది పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కల్తీకి పాల్పడుతున్న కొందరు సిబ్బంది సంబందిత శాఖలో వారికి మామూళ్లు ముట్టచెప్పుతూ నిరాటంకంగా వ్యవహారం చక్కబెడుతున్నట్లు తెల్సింది. మద్యం దుకాణాల్లో కల్తీ వ్యవహారంపై ఎక్సైజ్ సిఐ కిషోర్‌ను వివరణ కోరగా అటువంటి వారు ఎవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అమరావతిని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే సీఆర్డీఏ బిల్లులో ఏకపక్ష సవరణలు



**హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించి**

**పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ రెడ్డికి తెలుగు**

**ప్రజల చేతిలో భంగపాటు తప్పదు**

**ఒట్టూరు సంపత్ యాదవ్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి**

**నెల్లూరు మేజర్ న్యూస్** ఆంంధ్రుల ఆరాధ్య దైవం, సంక్షేమ పథకాల సృష్టికర్త అయిన ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీకి తొలగించడం బాధాకరం.ఎన్టీఆర్ పేరును తొలగించిన తర్వాత వెకిలినవ్వులతో జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారు

వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు.త్వరలోనే తగిన గుణపాఠం చెప్పబోతున్నారు.సీఆర్డీఏ చట్టంలో వారికి అనుకూలంగా మార్పులు చేసుకోవడం కోసమే అమరావతిని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే సీఆర్డీఏ బిల్లులో ఏకపక్ష సవరణలు.హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ రెడ్డికి తెలుగు ప్రజల చేతిలో భంగపాటు తప్పదుఆంంధ్రుల ఆరాధ్య దైవం, సంక్షేమ పథకాల సృష్టికర్త అయిన ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీకి తొలగించడం బాధాకరంఎన్టీఆర్ పేరును తొలగించిన తర్వాత వెకిలినవ్వులతో జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారువైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు.త్వరలోనే తగిన గుణపాఠం చెప్పబోతున్నారుసీఆర్డీఏ చట్టంలో వారికి అనుకూలంగా మార్పులు చేసుకోవడం కోసమే టీడీపీ సభ్యులని అసెంబ్లీ నుంచి బలవంతంగా బయటకు నెట్టారుఅమరావతి మాస్టర్ ప్లానులో ఏకపక్షంగా మార్పులు చేయడం సరికాదూజధాని కోసం రైతులు త్యాగం చేసిన భూములను రాష్ట్రంలో ఎవరికైనా ఇచ్చేలా దొంగచాటుగా చట్టసవరణ చేసుకున్నారుసీఆర్డీఏ చట్టంలో మార్పులు చేయడమంటే రైతులతో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించడమేపేదలకు సెంటు భూమి పేరుతో అమరావతిని మురికికూపంగా మార్చేందుకు కుట్రఅమరావతిని నిర్వీర్యం చేసే కుట్రను ప్రతి ఒక్కరూ ఖండించాలిఇంతటి దుర్మార్గపు పాలనను ఇప్పటి వరకు ఏపీ ప్రజలు చూడలేదు...భవిష్యత్తులోనూ చూడబోరుఅమరావతి రైతులు చేపట్టిన పాదయాత్రకు వస్తున్న విశేష స్పందనను చూడలేకే జగన్ రెడ్డి పైశాచిక చర్యలకు పాల్పడుతున్నారు.. టీడీపీ సభ్యులని అసెంబ్లీ నుంచి బలవంతంగా బయటకు నెట్టారుఅమరావతి మాస్టర్ ప్లానులో ఏకపక్షంగా మార్పులు చేయడం సరికాదురాజధాని కోసం రైతులు త్యాగం చేసిన భూములను రాష్ట్రంలో ఎవరికైనా ఇచ్చేలా దొంగచాటుగా చట్టసవరణ చేసుకున్నారుసీఆర్డీఏ చట్టంలో మార్పులు చేయడమంటే రైతులతో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించడమేపేదలకు సెంటు భూమి పేరుతో అమరావతిని మురికికూపంగా మార్చేందుకు కుట్రఅమరావతిని నిర్వీర్యం చేసే కుట్రను ప్రతి ఒక్కరూ ఖండించాలిఇంతటి దుర్మార్గపు పాలనను ఇప్పటి వరకు ఏపీ ప్రజలు చూడలేదు...భవిష్యత్తులోనూ చూడబోరుఅమరావతి రైతులు చేపట్టిన పాదయాత్రకు వస్తున్న విశేష స్పందనను చూడలేకే జగన్ రెడ్డి పైశాచిక చర్యలకు పాల్పడుతున్నారు..